సరిపోదుగాని అతడు క్రీస్తు శరీరములో కృషిసల్పువాడై యుండవలెను. క్రైస్తవ పరుగును ఆరంభించుట ఒకటి. దానిని ముగించుట మరియొకటి (హెబ్రీ 12:1-2). ఆదిమ క్రైస్తవుల జీవితములు సువార్తకు సమర్పించుకొన బడినందున వారు దేవుని ఆరాధించుటలో ఎడతెగక యుండిరి. ఆత్మీయ తరుణములలో వారు కలిసి పాలు పంచుకొనిరి.

యెరూషలేములో స్థాపించబడిన మొదటి సంఘము అపొస్తలుల బోధయందు యెడతెగక యుండిరి. అపొస్తలులు మోషే ధర్మశాస్త్రమును గాని, పితరుల పారంపర్యాచారములను గాని వారిపై బంధించలేదు. గాని క్రీస్తు వారినేమైతే బంధించుడని చెప్పెనో దానినే చేసిరి. ఈ నాడయితే అనేకులు అపొస్తలుల బోధనుండి మరలిపోయి పాపక్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మమును, సంఘ పాలన పద్ధతిని తిరస్కరించుచున్నారు. క్రీస్తుతో సహవాసము కలిగియుండ గోరువాడు ఆయన వాక్యమును బట్టి నడుచుకొనవలెను. అయితే ఎవడైనను క్రీస్తు బోధను తేకుండా వచ్చిన యెడల అతనితో క్రైస్తవులు సహవాసము చేయరాదు అని 2 యోహాను 10,11 వచనములలో వ్రాయబడియున్నది.

యెరూషలేము క్రైస్తవులు ప్రభు రాత్రి భోజనము నాచరించుటలో యెడతెగకయుండిరి. వారు రొట్టె విరుచుటలోను, ప్రార్థన చేయుటలోను సహవాసము కలిగియుండిరి. ప్రభువైన యేసుక్రీస్తు తమకొరకు చేసిన గొప్ప బలిదానమును వారు జ్ఞాపకముంచు కొను నిమిత్తము ప్రతి ఆదివారమున వారు ప్రభు రాత్రి భోజనములో పాలుపంచుకొనుచుండిరి. అంతేకాదు, "విశ్వసించిన వారు ఏకముగా కూడి తమకు కలిగినదంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇదియుగాక వారు తమ చరస్థిరాస్తులను అమ్మి అందరికిని వారి వారి అక్కరలకొలది పంచిపెట్టిరి. మరియు వారేక మనస్కులై ప్రతిదినము దేవాలయములో తప్పక

యున్నది. సహవాసము వలన క్రైస్తవుని విశ్వాసము బలపడును. అందువలననే క్రైస్తవులు సమాజముగా కూడుకొనుట మానరాదు అని పరిశుద్ధాత్ముడు హెచ్చరించుచున్నాడు. (హెబ్రీ 10:25). సహవాసము నందు, విశ్వాసమునందు క్రైస్తవుడు బలపడుటకు ఆరాధన బహు ప్రాముఖ్యమైనది.

సువార్తను ప్రకటించుటలో క్రైస్తవులు సహవాసము కలిగి యుండవలెను. ఫిలిప్పయిలో యున్న క్రైస్తవులు సువార్తను ప్రకటించుటలో అపొ. పౌలుతో సహవాసము కలిగియుండిరి. అందువలన వారి నిమిత్తమై అతడు దేవుని స్తుతించెను. అతడిట్లు వ్రాసెను " నా బంధకముల యందును, నేను సువార్త పక్షమున వాదించుటయందును, దానిని స్థిరపరచుటయందును మీరందరు ఈ కృపలో నాతో కూడ పాలివారై యున్నారు గనుక నేను మిమ్మును నా హృదయములో ఉంచుకొని యున్నాను" (ఫిలిప్పీ 1:3-7).

పరిశుద్ధుల పరిచర్యలోను, ప్రతి సత్కార్యము చేయుటలోను క్రైస్తవులు సహవాసము కలిగియుండవలెనని 2 కొరింధి 8:3;4:2; 2 తిమోతి 2:21 చెప్పుచున్నవి. క్రైస్తవుడైన ప్రతివాడు దేనితో సహవాసము చేయవలెనో, దేనితో చేయకూడదో తెలిసికొనవలెను.

దయ్యములకు బలి అర్పించు వారితో క్రైస్తవుడు సహవాసము చేయరాదని క్రొ.ని. బోధించుచున్నది. "అన్యజనులర్పించు బలులు దేవునికి కాదు, దయ్యములకు అర్పించు చున్నారు. మీరు దయ్యములతో పాలి వారగుట నాకిష్టము లేదు" అని పరిశుద్ధాత్ముడు చెప్పుచున్నాడు (I కొరింధి 10:20). అట్లే క్రైస్తవుడు అవిశ్వాసులతో విజ్జోడుగా యుండరాదని కూడ క్రొ.ని. బోధించుచున్నది: "మీరు అవిశ్వాసులతో విజ్జోడుగా ఉండకుడి నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమిపొత్తు?... అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? యని 2 కొరింధి

6:14-18లో వ్రాయబడి యున్నది.

క్రైస్తవులు "నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారై యుండక వాటిని ఖండించవలెనని" ఎఫెసీ 5:11లో హెచ్చరింపబడి యున్నారు. వారు ఈ లోకమునైనను, లోకములో ఉన్నవాటినైనను ప్రేమించరాదు. వాటితో సహవాసము చేయరాదు (I యోహాను 2:15). వారు అబద్ధ బోధకులతోను, అసత్యారాధన జరిగించువారితోను సహవాసము చేయరాదని పరిశుద్ధాత్ముడు హెచ్చరించుచున్నాడు (2 యోహాను: 9-11; రోమా 16:17, 18; అపొ.కా. 17:23). అట్లే క్రైస్తవులలో "ఎవడైనను జారుడుగాని, లోభిగాని, విగ్రహారాధకుడుగాని, తిట్టుబోతుగాని, త్రాగుబోతుగాని, దోచుకొనువాడుగాని అయియున్న యెడల అట్టి వానితో (క్రైస్తవులు) సాంగత్యము చేయకూడదు, భుజింపను కూడదు", అని దైవవేదము చెప్పుచున్నది (I కొరింధి 4:11).

దీనిని బట్టి క్రైస్తవ సహవాసము అత్యంత ప్రశస్తమైనది. పవిత్రమైనదని మనము గ్రహించుకొనగలము. ప్రతి క్రైస్తవుడు క్రైస్తవ సహోదరులతో కలసి సువార్త పనిచేయుచు, సత్కార్యములు చేయుచు ముందుకు కొనసాగవలెను. ఈ లోకములో క్రైస్తవ సహవాసమునకు సాటియైనది మరొకటి లేదు. ఒకడు మరణ పర్యంతము దేవునితోను క్రీస్తుతోను సహవాసము కలిగియున్న యెడల మోక్షము అనే బహుమానమును అతడు పొందగలడు.

యేసుక్రీస్తును నమ్మి, మారు మనస్సునొంది, నీటిలో ఆయన నామమున పాపక్షమాపణ నిమిత్తము ముంచబడి క్రైస్తవ సహవాసములో నీవు ఈనాడే ఎందుకు ప్రవేశించకూడదు? నీవు క్రైస్తవుడవు కాగానే మిగిలిన క్రైస్తవులు సంతోషముతో నిన్ను తమ సహవాసములో చేర్చుకొందురు. మీ ఊరిలో యున్న క్రీస్తు సంఘమును నీవు ఈరోజే ఎందుకు దర్శించకూడదు?

## సంక్షిప్త వార్తలు

2016 ఏప్రియల్ 27, 28, 29 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా క్రీస్తు సంఘముల ఆధ్వర్యములో కాకినాడ మెక్లారిన్ హైస్కూలు ఆవరణములో ప్రతిరాత్రి గొప్ప బహిరంగ సువార్త కూటములు జరిగెను. యేసుక్రీస్తు రక్షణ సువార్త సభలు అని నామకరణము చేయబడిన ఈ కూటములలో యేసుక్రీస్తును గూర్చిన సంపూర్ణ సత్యము అనే అంశముపై ఆరుగురు సువార్త యోధులు చక్కటి సందేశములనిచ్చిరి.

దైవత్వములో యేసుక్రీస్తు అను అంశమును మొదటిరోజు మొదటి ప్రసంగములో సోదరులు వి. సుదర్శనరావు గారు (రాజమండ్రి) సవిస్తరముగా వివరించి, యేసుక్రీస్తు దైవత్వములోని ముగ్గురు మూర్తులలో ఒకరని, ఆదినుండి దేవుడని చక్కగా బోధించిరి. రెండవ ప్రసంగములో 'యేసుక్రీస్తు దైవమానవుడు మానవుల దేవుడని' సోదరులు పి.యస్.ఆర్. జయపాల్ (ర్యాలి) వివరించిరి.

రెండవదినమున తండ్రియైన దేవుని వ్యక్తిగతముగా బయలుపరచిన యేసుక్రీస్తును గూర్చి సోదరులు జాషువాగూటం గారు బోధించగా అనేకులు ఆయనను ప్రశంసించిరి. ఆ రోజు సోదరులు టి. ప్రసన్న విజయకుమార్ (ద్రాక్షారామ) వారు క్రీస్తు ద్వారా పాప ప్రాయశ్చిత్తము అను అంశమును ఆంగ్లములోను, తెలుగులోను వివరించిరి.

మూడవ దినమున సోదరులు యమ్. సామ్యూలు రాజుగారు (బిక్కవోలు) క్రీస్తు సంఘము, దేవుని రాజ్యమను అంశముపై గంభీరముగా ప్రసంగించగా వినిన వేలకొలది జనులు క్రీస్తు రాజ్యమును గూర్చిన సత్యమును గ్రహించి సోదరుని అభినందించిరి. క్రీస్తులో యున్న పరిపూర్ణతను గూర్చి సోదరులు టి. అబ్రహాం లింకన్ గారు (ఏలూరు) ఆఖరి ప్రసంగము చేసిన తరువాత వందన సమర్పణ అనంతరము సోదరులు జాన్‌డీన్ గారి చక్కటి ప్రార్థనతో కూటములు ముగిసెను.

ప్రతి రోజు కూటము ప్రారంభించకముందు ఆయా స్థానిక సంఘముల నుండి వచ్చిన సోదరులు కీర్తనల నాలపించిరి. సోదరులు సుగుణరావు (సావరం), మడికి జోయల్ రాజు (పిఠాపురం), బి. కిరణ్‌కుమార్ (ద్వారపూడి) గార్లు క్లుప్త ప్రసంగముల నందించిరి.

యేసుక్రీస్తు రక్షణ సువార్త సభల నిర్వహణ బాధ్యతను సోదరులు కె. మోజెస్ కుమార్, యస్. ప్రభాకర్, ఈ. అబ్రహామ్ లింకన్ మరియు పి. బలరాం గార్లు

